NO. REGD.M. 3152 వెల 3 అణాలు ESTD 1930.

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT, NELLORE

సంపుటి — 24
సంచిక — 18
★
18—4—52
శుక్రవారం

ప్రకాశకుడు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# నెల్లూరుజిల్లా మెట్టతాలూకాల్లో రాయలసీమను మరపించే భయంకర క్షామం

## తిండికేగాక, త్రాగునీటికిగూడా ప్రజలఅగచాట్లు

** మా ప్రత్యేక విలేకరి **

నెల్లూరుజిల్లాలోని మెట్టతాలూకాలస్థితి రాయలసీమకంటె దుర్భరంగావుంది. ముఖ్యంగా కనిగిరి, ఉదయగిరితాలూకాలలో తిండికేగాక, మంచినీళ్ళకుగూడా ప్రజలు అల్లాడిపోతున్నారు. కొన్ని కొన్ని గ్రామాలలో వందలకొద్ది సంసారాలు లేచి కృష్ణా గుంటూరుజిల్లాలలోని డెల్టా ప్రదేశాలకు వలసపోయినవి. రాయలసీమ క్షామపరిస్థితులకంటె దారుణంగావుండినా, అందోళనలేనికారణాన నెల్లూరుజిల్లా పూర్తిగా విస్మరింపబడుతున్నది అందువల్ల నెల్లూరు జిల్లావారు మన మండలంలోని విషమస్థితిని అందోళనద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకపోవడమేగాక, తగినవిధంగా సహాయపడవలసివుంటుందిగూడా.

కృషికార్ లోకపార్టీ క్షామనివారణ సంఘాధ్యక్షురాలు శ్రీమతి భారతీదేవిరంగాగారు మనజిల్లా క్షామప్రాంతాల్లో పర్యటించిన సందర్భంలో నేను అచ్చటి పరిస్థితులు స్వయంగా చూడడం తటస్థించింది.

క్షామానికి తీవ్రంగాగురియైన కనిగిరి, ఉదయగిరి, పొదలి, వెంకటగిరి తాలూకాలలో దాదాపు 50 గ్రామాలను శ్రీమతి భారతీదేవి గారు చూచారు. అన్నిచోట్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు వందలు, వేలసంఖ్యలో భారతీదేవి గారికి స్వాగతమిచ్చి, తమకష్టకథలనుచెప్పుకొన్నారు. తమబాధలను వివేకిన్చ లేదన్నట్లుగా నివేదికల ద్వారా పరిస్థితులను తెల్పడమేగాక, వచ్చివచ్చి చెప్పించుకొన్నారు.

జిల్లాఅంతటా పర్యటించినతర్వాత నాకు తోస్తున్నది, తిండికంటే ముందు త్రాగునీటికి ప్రజలు విలవిలలాడిపోతున్నట్లు తోస్తుంది. కొన్నిచోట్ల తిండికి, నీటికిగూడా ప్రజలు చెప్పరానిబాధ లనుభవిస్తున్నారు. కరువుపనులు ఇప్పటికేమీ, ఎచ్చటా ప్రారంభించలేదు. దీనితో సన్నజనమంతా దిక్కుదోచక పస్తులతో కాలం గడుపుతున్నారు.

ప్రభుత్వం కొన్ని రేషనుషాపులు ఇచ్చిందిగాని, చోట్ల రైతులు చెప్పుకున్నారు. ఈ విషయంలోనైనా ప్రభుత్వం తగినవిధంగా సహాయపడకపోతే ఇల్లువాకిళ్లు వదలి, ఊండలు గం



## చందాలు యెగ్గొట్టిన పెద్దలు

*

మారెళ్ళ లక్ష్మీనర్సయ్యగారు
కార్యదర్శి,
తాలూకా గ్రామకోర్టుగులసంఘం,
అర్యా! కనిగిరి.

మీయుకోరిక ప్రకారం పత్రిక పంపాము. మీనుండి రావలసిన రు 11–0–3 లు చందాకు 5 వి. పి. లు, పది కార్డులు, రెండు రిప్లయికార్డులు, రెండుసార్లు పత్రికలో ప్రకటించవలసివస్తుందని కార్డులు వ్రాశాము కాని చందామాత్రం పంపలేదు. పబ్లిక్ సంస్థలకు కార్యకర్త్వం వహించే మీవంటివారు ఈవిధముగా చేయడం ఆశ్చర్యకరం. ఈ వారమైనా మా బాకీ చెల్లించి, పత్రిక తిరిగి తెప్పించుకొంటారని కోరుచున్నాము.

—మేనేజరు - జ. రై॥

గ్రామంవదలిపెట్టిపోయ్యారు. గొట్టిగట్ల,

# పొదిలె, కనిగిరితాలూకాల పరిస్థితులు

పల్లెచెట్టుకాని తలపోతలపింతే!

వెంకటగిరితాలూకాలో తూర్పుపల్లెల విషయం తర్వాత ఆలోచించవచ్చునని, పడమటి పల్లెలు పూర్తిగా తెల్పబడిపొయ్యాయి. పాపిరెడ్డిపల్లెలాంటి గ్రామాలు యేడెనిమిది సంవత్సరాలనుండో పండక రైతులు దిగాలుపై పనులకు గ్రామాలను వదిలిపెట్టుకొనివున్నారు. సేద్యంలేదు, చేయుటకు కూలిలేదు. వీటికి తోడు గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లుగా గ్రామంలో అగ్నికి ఆహుతియయింది. ఆ రైతులను పాతపాయాలు తెమ్మని కోరంచడం ప్రభుత్వ పొదిలెలో కూడా ఓకమాసానికి సరిపోయే కొరతవుంటుంది.


గుండ్లసముద్రం కర్రెరా గ్రామాలలోపెట్టిన పత్తి, అముదంకూడా నిలువుగా ఎండిపోయింది.

### 160 యిండ్లు లేచిపొయ్యాయి

అయిదువేల జనాభగల మర్రిపూడికి నలభై వేలు ఖర్చుచేసిన పెద్దచెరువు వుంది. కాని ఏమి ప్రయోజనంకి వసతి సౌకర్యంలేదు. మాకేరు నుండి వసతిసౌకర్యం కలుగజేస్తే కామపాడికూడా, యిరిగేషనుకింద పెట్టగలరు. 1949 నుండి పంటలేదు బావులలో నీళ్లులేవు. గతసంవత్సరం

చినమనకుండం కాగంవల్లసిత్తీలంతే. నీళ్లు లివ్వ కడ్డీవల్లకోడ్డుకేస్తే కాస్త లీకతో పాటు గలుగుతుంది. లేవు. రోడ్డుసౌకర్యంలేదు. చెరువుయెస్టిమేట్ తయారయిందిగాని, పని ప్రారంభం కాలేదు. యిది ప్రారంభిస్తే పదిగ్రామాలకు సహాయకారిగా వుంటుందట.

ఈ గ్రామాలు ఈ విధంగా బాధపడు ● కొరత 8వ పేజీలో




# క్షామప్రాంతాల్లో భారతీదేవిగారి పర్యటన

అక్కడక్కడా పంట అందవాటు తప్పగాక దంతో, కొందరికి అన్యాయం జరిగింది అదీగాక దాదాపు ఏడు వాలుగైదు సంవత్సరాల నుండో అనుసగా పంటనష్టంతో దెబ్బతినిపోయివున్న రైతాంగం, కనీస అక్కర్లె కైనా కూడా కష్టస్థితిలోవున్నారు దానివల్ల దుస్థితిలోవున్న అలాంటి గ్రామాలను విచారించి ప్రభుత్వాధికారులనుండి వాయిదా వేయడం అవసరం.

ఇదిగాక వ్యవసాయ ఋణాలు ఫుదారంగా ఇచ్చి తీసుకొంటేదగ్గ, వాయిదాలు కట్టాలని అధికారులు వత్తిడి చేస్తున్నారని అన్ని వికి ధర్మంగారు అందువల్ల ఇచ్చుకోగల శక్తివున్న గ్రామాలలో మాత్రమే వసూలుచేసి, తక్కిన గ్రామాలకు వాయిదాలివ్వవలెను. ఆ విధంగా నే శిస్తువసూళ్లుకూడా ఆపవలెను.

నేను పర్యటించిన ప్రాంతంలోని పరిస్థితులను సంక్షిప్తంగా ఈ క్రిందవివరిస్తున్నాను.

### పొదిలె తాలూకా

అచ్చటచ్చటా తోటలక్రింద కొద్దిగా రాగి పండినవి. అవీ కొన్ని బావులక్రింద ఎండిపోయింది మరిగాడి. మెట్టపూర్తిగా నాశనమైనవి. చాలాగ్రామాలలో పశువులకు మేతలేదు. రకాల పశువులకు మేతలేదు. గంటికేడం ఒ మార్చి ఆఖరులోపెటి 9 రోజుల మార్గం నడిచారు. తర్వాత దానివిషయం ఎవ్వరూ పట్టించుకోలేదు సిబ్బంది వాయిదా వేయడం కష్టస్థితిలోనేరు.

### చింతాకు - వేపాకు మేత

గొట్టిగట్లు — దర్శి తాలూకాలో పశుదృశ్యం ఒకదొడ్డి ప్రముఖ గ్రామం మూడు సంవత్సరాలనుండి పండలేదు ఈ సంవత్సరం తోటలక్రింద కూడా పోయ్యాయి. పశువులకు ఆహారం - వసూలు లేదు. చింతాకు తింటాకు 20 పశువులు బ్రతుకుతున్నవి.

# చిత్రజగత్

మల్లార్



'మరదలుపెళ్లి' లో
మిస్ మద్రాస్ సూర్యకుమారి

## ★★ చిత్రానికి జీవం ఇతివృత్తం ★★

### ఆశగా కనిపిస్తుంది

చలనచిత్ర నిర్మాణం ఈనాడు ఉన్నత్తంగా అభివృద్ధిపొందిన మాట వాస్తవమే. మద్రాస్‌లో ఏ వీధిలో చూచినా ఎదో ఒక ప్రొడక్షన్ ఆఫీసుకి సంబంధించిన రంగు రంగుల బోర్డు కనిపించకుండా పోదు. ఏ ట్రాంలో చూచినా, ఏ బస్సులో చూచినా, చలనచిత్రాల్లో నటించడంకోసం కండలాది మైళ్ళదూరంనుంచి వచ్చినవ్యక్తులు కనిపించకుండాపోరు. మద్రాసులో ఎక్కడికివెడుతున్నా, ఎందరోవ్యక్తుల మధ్యనుంచి హడావిడిగా పోతూన్నా, చలనచిత్రరంగ విశేషాలు మీచెవుల పడకుండా మానవు. నాగస్వరందిన్న నాగుపాములా ఆగి చెవులు దిప్పి మీరువినకా మానరు. రోజు రోజూ పత్రికల్లో ఎవరో మహానుభావుడు ఉజ్వలచిత్రాన్ని తీస్తున్నాడన్న ప్రకటనలు మీ కళ్లముందు నిలబడకుండా వుండవు. క్రొత్తగా రంగంలోకి దిగబోతూన్న నట్టుకత్తెరింపుల కయికుర్రపిల్లలు - దసరా గిలకల బద్దల్లా ఏ టాకీస్‌లోనో, లేక ఏ ప్రొడక్షన్ ఆఫీసులోనో ఫోటో ఆల్బమ్‌లతో కనిపించకా పోరు.

### లోతుగా దిగుతావు

ఈ సంచలనాన్ని చూడటంచే ప్రతి వ్యక్తికీ - ఈ చిత్ర నిర్మాణ వ్యవస్థ ఎంతో ఆశాజనకంగా కనిపిం…

…మవుతుంది. పత్రికలు రాసేవి, అందులో తారలు పైకి కనిపించేవాళ్ల తాపాటలు, పత్రికలలో ఇంటర్వ్యూలు, సెల్యులాయిడ్‌లో దమ్ముదుస్తుల్లో వాళ్ల పోజులు - ఇన్నీ చూచి: తర్వాత తమకూడా ఇందులోకిదిగి లక్షలు గడిద్దామన్న ఆశకిలోనవుతారు. ఈవ్యవస్థలోకి ఇదివరలోనే దిగి చేతులు కాల్చుకున్న మిత్రుడొకడున్నాడని. టి. నగర్‌లోనో, మైలాపూర్‌లోనో ప్రొడక్షన్ ఆఫీసు తీసుకొని బోర్డు పెట్టిస్తాడు. ఆనాటినుంచి జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా అవుతుంది. అతని కళ్లకి ఎదురుగా చెక్కు పుస్తకం, సినీతారల పళ్ళకి…



'ప్రేమ' లో దర్శకుడు రేలంగి, ఆయన అసిస్టెంటు శివరావు

…లాలు, అరచేతిలో స్వర్గంచూపించే గిరీశంలు కనిపిస్తాంటాయి. బ్యాంకులో వున్న డబ్బు హారతి కర్పూరంలాగా కరిగిపోతూంటుంది. నెలలు జారిపోతూంటాయి. అర్టిస్టులకి, పెట్టినవాళ్లకి ఏదో కళ్లతీర్మానాలు ఆసంపుకం తీరాలు వస్తూంటాయి. డిస్ట్రిబ్యూటర్ కోసం ఎదురు తెన్నులు చూస్తూవుండడం, ప్రారంభం అవుతుంది. ఆనాటినుంచి కంపెనీబోర్డు పూర్తిగా పరిత, ఆఫీసురూము ఖాళీచేయడం. అంతే! ఈ మోజంతా పోయి పోతుంది.


### గులకరాళ్లు దొరికాయా?

ఇల్లాకాక - ఆ ప్రొడ్యూసర్ కాస్త ముందుచూపువుంటే ఆలోచించే మనిషి అయి, ఎవళ్లో పలుకుబడి డిస్ట్రిబ్యూటర్లని తెచ్చుకొని…

● తరువాత పేజీలో



## కామినీయా నూనె (రిజిస్టర్డు)

శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లబరచి - వెంట్రుకలు మెత్తగను నల్లగను పెరుగుటకు - శిరోజములకు అందమును - శాంతిని కలిగించి మీ కొరకు పరిమళపు తలనూనె ….

## ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము
ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసుల ఆనందము నొందుడు.

….

శుభ్రమైన, అత్యుత్తమమైన నూనెలు.

AGTS:-Anglo-Indian Drug & Chemical Co , BOMBAY.


తాజాకలం ★★★

## భానుమతి "శుభలేఖ"

● శ్రీమతి భానుమతి 'శుభలేఖ', 'చండీరాణి' అనే రెండు చిత్రాలకి 'స్క్రిప్ట్' వ్రాయడమేగాక, దర్శకత్వాన్నికూడా నిర్వహించబోతోంది. భానుమతివ్రాసిన 'స్క్రిప్' కథకంటె - చండీరాణికథ చాలాచక్కనిదనీ, ఉజ్వలమైనదనీ పి. రామకృష్ణ అంటున్నారు. ఇంతవరకూ ఆంధ్రప్రజానీకం మగదర్శకుల చిత్రాల్నే చూసింది. త్వరలోనే స్త్రీ దర్శకత్వంలోనిది తయారయిన చిత్రాన్ని చూడబోతుంది!

● రాత్రింబగళ్లు ఎడతెరిపి లేకుండా జెమినీ స్టుడియోలో "ముగ్గురు కొడుకులు" షూటింగ్ జరిగిపోతోంది. మూడింటికలు ఈ చిత్రం తామాసంలోనే విడుదలకావచ్చు. ఒక తల్లియొక్క ముగ్గురుకొడుకులూ మూడు విభిన్న మార్గాలు పట్టేరు. ఆ మాతృమూర్తి అవ్యాజ ప్రేమబలంతో ముగ్గురు కొడుకుల్నీ ఏకం చేస్తుంది. ఇదీ ఇతివృత్తం. ఇందులో కన్నాంబ, సుందరీబాయి, జానకి, శ్రీరామ్ మొదలైన వాళ్ళు నటిస్తున్నారు. ఇది జెమినీ చిత్రం.



భరణివారి 'ప్రేమ' లో ఒక ఆకర్షణీయమైన నృత్యవేశం

● భర్మ్యాఫిలింస్ వారు తీయబోతూన్న 'పొలీస్' చిత్రం తాలూకు అవుట్‌డోర్ షూటింగు రెండు మూడు రోజుల్లో నీలగిరి కొండలమీద జరగబోతుంది. నేలంకటో అండ్ డిరైలాతో హిందీలో "పొలీస్" గా తయారవుతోంది. సేంటర్ సింగాలతో పోరాడిన ఘట్టము రథపోటూవుండేవూ ఈ కొండ ల మీద షూటింగ్ చెయ్యబడుతు

● తరువాత పేజీలో

